# వెన్నుపోటు పొడిచే వారు ఆ పక్క..
# వెన్నుదన్నుగా నిలిచేవారు ఈ పక్క

**ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్**

ఇల్లెందు రూరల్, నవంబర్ 26: నమ్మిన పార్టీకి వెన్నుపోటు పొడిచేవారు ఆ పక్క.. నమ్మిన పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారు ఈ పక్క ఉన్నారని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని బొజ్జాయిగూడెం పంచాయతీ వేపల్లగడ్డ, నారాయణపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామాల నుంచి కాంగ్రెస్, న్యూడెమోక్రసీ పార్టీలకు చెందిన 150 మంది యువకులు, 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి హరిప్రియ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాసంక్షేమ పథకాలు చూసి పార్టీలోకి చేరుతున్నారన్నారు. యువ కార్యకర్తలు బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. గ్రామాలన్నీ బీఆర్ఎస్‌లో చేరాయని, చేరిన వారందరూ హుషారుగా పనిచేస్తున్నారన్నారు. ఎన్నికల బరి లో నిలిచేది, గెలిచేది బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, మండల అధ్యక్షుడు శీలం రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్త లు, అభిమానులు, మహిళలు, పాల్గొన్నారు.

**యువతే పార్టీకి పునాదులు**

ఇల్లెందు రూరల్, నవంబర్ 26: యువ కార్యకర్తలే పార్టీకి పునాదులని, స్వచ్ఛమైన ప్రేమానురాగాలు వారి వద్దే ఉంటాయని బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని వేపల్లగడ్డ తండాలో సంబురంగా ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు కోల్డ్ ఫైర్ గన్‌ను కాల్చాలని చెప్పగా ఆమె కార్యకర్తలు కోరితే కాదనే ప్రసక్తే లేదంటూ గన్ ఫైర్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలతో పాటు దసరా, వినాయకచవితి ఉత్సవాల్లో యువతకు తానెప్పుడు అండగా ఉంటూ వస్తున్నానన్నారు. తన వద్దకు వచ్చిన యువతకు తన శక్తి మేరకు సహాయం చేశానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, యువ కార్యకర్తలు బానోత్ కల్యాణ్, బానోత్ కోటేశ్, భూక్యా వెంకటేశ్, వినోద్‌కుమార్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.





ఇల్లెందు రూరల్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ, గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

**కాంగ్రెస్ కబుర్లు వినే స్థితిలో ప్రజలు లేరు**

కారేపల్లి, నవంబర్ 26: కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే కాకమ్మ కబుర్లు వినే స్థితిలో ప్రజలు లేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ అన్నారు. కామేపల్లి మండలంలోని బర్లగూడెం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వివిధ పార్టీల నుంచి ఆదివారం హరిప్రియ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి గులాబి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతీ ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కారేపల్లి జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌నాయక్, ఎంపీటీసీ మాలోత్ శంకర్, మూడు శ్రీను, వడియాల కృష్ణారెడ్డి, ధరావత్ సూర్య, రంజిత్ కుమార్, బానోత్ ఈసూ, బానోత్ రాంజీ, నూనావత్ చిన్నా, హరిలాల్ పాల్గొన్నారు.

**టేకులపల్లిలో ప్రచారం**

టేకులపల్లి, నవంబర్ 26: ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ గెలుపు కోసం మండలంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని బిల్లుడు తండా, బొమ్మనపల్లి, ఎర్రాయిగూడెం, తుమ్మలచెలకత, పెట్రాంచెలక, మద్దిరాలతండా, ఆంజనేయపాలెం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు ప్రచారం నిర్వహించారు. ఇం టింటికెళ్లి ఈవీఎంలో ఐదోవ నెంబర్‌పై ఉన్న కారు గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. నాయకులు హనుమంతు, నాగభూషణం, ఆమెడ రేణుక, స్వరూప, సుమతి, చైతన్య, రమాదేవి పాల్గొన్నారు.







కారేపల్లిలో హరిప్రియ నాయక్, ఇల్లెందు రూరల్: కోల్డ్ ఫైర్ ఫైర్ చేస్తున్న హరిప్రియ, టేకులపల్లి: ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

## పెద్దమ్మగుడి వద్ద భక్తుల సందడి



అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

పాల్వంచ రూరల్, నవంబర్ 26 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భక్తులు అధికసంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తమను చల్లంగ చూడమని వేడుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లలకు అన్నప్రాసన, తలనీలాల కార్యక్రమాలు జరుపుకున్నారు. వేలంపాటలో పాల్గొని అమ్మవారి చీరెలను సొంతం చేసుకున్నారు. సత్రాలు నిండిపోవడంతో చెట్ల కింద వంటావార్పు చేపట్టారు. ఈవో రజనీ కుమారి, ధర్మకర్తలు సండుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, రామారావు భక్తులకు కావల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పురుగుమందు తాగి బాలుడి మృతి

టేకులపల్లి, నవంబర్ 26: పాఠశాలకు వెళ్లమని తండ్రి మందలించడంతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకున్నది. బోడు ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన జోగ శంకర్, శ్రీలతల చిన్న కుమారుడు హాస్టల్‌లో ఉంటూ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన అరుణ్‌కుమార్‌ను తిరిగి స్కూల్‌కు వెళ్లాలని తండ్రి మందలించడంతో ఆదివారం ఉదయం గుర్తుతెలియని పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ 9 గంటల సమయంలో మృతి చెందాడు. తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

# ఆటో కార్మికులకు కేసీఆర్ అండ..



మాట్లాడుతున్న ఆటో యజయానులు, డ్రైవర్లు

**- నాడు రోడ్డు ట్యాక్స్ రద్దు..**
**నేడు ఫిట్‌నెస్ ఫీజు రద్దు చేస్తానని హామీ..**

ఇల్లెందు, నవంబర్ 26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలతో అనేక అవస్థలు పడుతున్న ఆటో యజమానులకు, కార్మికులకు కేసీఆర్ హామీతో ఉపశమనం లభించినట్లైంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో సతమతమవుతున్నారు. గత ప్రభుత్వాలు ఆటో కార్మికులను పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడంతో ప్రతి వర్గానికి సంక్షేమాన్ని అందించినట్లుగానే ఆటో కార్మికులను ఆదుకున్నారు. గతంలో రోడ్డు ట్యాక్స్‌ను రద్దు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు వారికి తీపి కబురు అందించారు. సంవత్సరానికి రోడ్డు ట్యాక్స్ రూ.450లు కట్టాల్సి ఉండే. దాన్ని రద్దు చేయడం మూలంగా నియోజకవర్గంలోని సుమారు వెయ్యి మంది ఆటో కార్మికులకు ఐదేండ్లకు కలిపి రూ.22.50లక్షలు లబ్ధి చేకూరింది. ఈ ఎన్నికల్లో గెలిస్తే సంవత్సర కాలంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫిట్‌నెస్ ఫీజు రూ.700లు, పర్మిట్ ఫీజు రూ.500లను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి హామీ ఇచ్చారు. దీంతో ఐదేళ్లకు రూ.60లక్షల మేర లబ్ధి పొందే అవకాశం ఉంది. రోడ్ ట్యాక్స్, ఫిట్‌నెస్, పర్మిట్ ఫీజులు కలిపి ఐదేళ్లకు రూ.88.50లక్షల వరకు ఆటో కార్మికులకు ఉపశమనం కలగనుంది.

## అన్ని వర్గాలను ఆదుకుంటున్న నాయకుడు కేసీఆర్



సమాజంలోని అన్ని వర్గాలను ఎలా ఆదుకుంటున్నారో అలాగే ఆటో కార్మికులను కూడా కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్. తెలంగాణలోని ప్రతి వ్యక్తి జీవితాలను ఉద్యమ సమయంలో దగ్గరుండి చూశారు. అందుకే ప్రతి వర్గాన్ని ఆదుకుంటున్నారు. దేశంలో ఎకరూ కూడా ఆటో కార్మికులకు ఇలాంటి సమస్యలుంటాయని గుర్తించలేదు. కేసీఆర్ గతంలో రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేశారు. ఇప్పుడు కూడా ఫిట్‌నెస్, పర్మిట్ ఫీజలను రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను ఇంతలా ఆదుకుంటున్నారు. అందుకే కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు. రానున్న కాలంలో ఇబ్బందులు ఎదుర్కొవద్దు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఆశీర్వదించండి.

**- బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ**

## పెరిగిన ధరలతో అనేక అవస్థలు పడుతున్నాం



పెరిగిన పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోజంతా కష్టపడ్డా కనీస అవసరాలకు సరిపోవడంలేదు. నెల కావడంతోనే ఫైనాన్స్ కట్టాల్సి ఉంది. కుటుంబ పోషణ చానా కష్టంగా ఉంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి గతంలో రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేశారు. ఇప్పుడు ఫిట్‌నెస్, పిర్మిట్ ఫీజలను రద్దు చేస్తానని తెలిపారు. కేసీఆర్ మాట అన్నారంటే తప్పని సరిగా చేస్తారు. మాకు నమ్మకముంది. గతంలో మా గురించి పట్టించుకున్న ముఖ్యమంత్రే లేడు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండటం ఆటో కార్మికుల అదృష్టంగా భావిస్తున్న. ఆయనకు అండగా ఉంటాం. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తా.

**- బల్లెం కిశోర్, ఆటో కార్మికుడు, 21ఫిట్, ఇల్లెందు**

## కేసీఆర్ వల్ల ఎంతో ఊరట పొందుతున్నాం



ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాల వల్ల నియోజకవర్గంలోని సుమారు వెయ్యి మంది ఆటో కార్మికులు ఊరట పొందుతున్నారు. రోడ్ ట్యాక్స్, ఫిట్‌నెస్, పర్మిట్ ఫీజలు కలిపి సంవత్సరానికి రూ.1650లు కట్టాలి. ఆదాయం అంతంత మా త్రంగా ఉన్న పరిస్థితిలో ట్యాక్స్‌లు భారంగా మారా యి. అవి కట్టకపోతే ఆర్టీఏ అధికారులు ఆటో సీజ్ చేస్తారు. అసలు పైసలతోపాటు ఫైన్‌లు చెల్లించాల్సి ఉంటుంది. గతంలో రోడ్డు ట్యాక్స్ రద్దు చేశా రు. ఇపుడు మిగిలిన రెండు రకాల ఫీజులను రద్దు చేస్తానని ఎన్నికల ప్రచారంలో సీఎం హామీ ఇచ్చారు. ఈఎన్నికల్లో కారుగుర్తుకు ఓటువేసి రుణం తీర్చుకుంటాం.

**- కామిశెట్టి సైదులు, ఆటో యూనియన్ నాయకుడు, ఇల్లెందు**

## కేసీఆర్ వెంటే మా ప్రయాణం



దేశంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటూ పోతున్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారింది. వారి నిర్ణయాల వలన ఇంకా నిరుద్యోగం పెరుగుతున్నది. రోజు రోజుకు ఆటో కార్మికులు పెరుగుతున్నారు తప్ప తగ్గడంలేదు. ఇప్పటికే ఇల్లెందులో 600వందలకు పైగా ఆటోలున్నాయి. ఆటోలపైనే ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నాయి. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలపై కూడా మాట్లాడలేదు. ఆ రెండు పార్టీలకు భిన్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఆటో కార్మికుల కష్టాలను తీర్చేందుకు పూనుకున్నారు. కేసీఆర్ బాటే నా బాట. ఆయనతోనే నా ప్రయాణం.

**- ఎస్‌డీ ఖాజా, ఆటో కార్మికుడు, ఇల్లెందు**